# <u>పత్రికా ప్రకటన</u>

11.12.2020

ప్రముఖ కవి, కథా రచయిత, నవలా రచయిత, అనువాదకులు, కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, కన్నడ సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, కన్నడ రాజ్యోత్సవ అవార్డు గ్రహీత శ్రీ వీరభద్రప్ప మర్యాదపూర్వకంగా ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య శ్రీ తుమ్మల రామకృష్ణ గారిని కలిసి అభినందించి సన్మానించారు. శుక్రవారం వర్శిటీ వేమన భవనంలోని సెనేట్ హాలులో వర్శిటీ పీఠాధిపతులు, శాఖాధిపతులతో వీరభద్రప్పను వర్శిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు పరిచయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా **వర్శిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ** గారు మాట్లాడుతూ... 25 సంవత్సరాల నుంచి శ్రీ వీరభద్రప్ప గారితో పరిచయం ఉందన్నారు. తన కథలైన, అడపం, మహా విధ్వాంసుడు మొదలైన వాటిని కన్నడంలో శ్రీ వీరభద్రప్ప గారు అనువదించారన్నారు. నా కథలకన్నా ఆయన అనువాదం పదింతలు గొప్పగా వుండేదన్నారు. అనువాదంలో తప్పులు సరిదిద్దే అవకాశం వుందన్నారు. కన్నడప్రభ, సుధ వంటి కావ్య సంపుటాలలో నా రచనలు అనువాదానికి నోచుకున్నాయన్నారు. ప్రముఖ కన్నడ రచనా దిగ్గజాలైన శ్రీ శివరాం కారత్, శ్రీ బైరప్ప, శ్రీ కువెంపు మొదలైన వారి రచనలతో పరిచయం ఏర్పడిందని అన్నారు. బ్రతికితే కవిగా బ్రతకాలని.. తద్వారా ప్రజల మనస్సులలో చిరస్థాయిగా గుర్తుంటామన్నారు. కాలాన్ని మనకోసం, మన చుట్టూ వున్న సమాజం కోసం వ్రాయాలని.. చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నుంచి ద్రావిడ విశ్వవిద్యాలయానికి కావాల్సిన సహకారానికి శ్రీ వీరభద్రప్ప గారు సహాయ పడాలని కోరారు.

**శ్రీ వీరభద్రప్ప** గారు మాట్లాడుతూ... ఒక సృజనాత్మక నవలా రచయిత, కవి, కథా రచయిత ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక 'కథ' వచ్చి ఉపకులపతి స్థానంలో కూర్చున్నట్లుందని అన్నారు. తాను దాదాపు 400 తెలుగు కథలను కన్నడంలోకి అనువదించారన్నారు. రాయలసీమలోని ప్రధాన సమస్యలైన ఫ్యాక్షనిజమ్, నక్సలిజమ్ పైన కూడా చాలా రచనలను చేశానని వివరించారు. నా రచనలపై దాదాపు 10 పిహెచ్‌డి రీసెర్చ్ వర్క్‌లు జరిగాయని అన్నారు. 'కన్నడ' భాషలో చాలా పాఠ్యపుస్తకాలలో తన రచనలున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాస కుమార్‌లో ద్రావిడ విశ్వవిద్యాలయంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇంత వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**







